కృషిజీవనం ప్రతిబింబించే ఒడియా పాలేరు పాటలు

భారతదేశంలో ఇతర ప్రదేశాల కన్నట్లే ఒడియా ప్రదేశం కూడా కృషి ప్రధానమైన దేశం. ఒడిశా అంతటా పాలేరు వృత్తి యే ముఖ్యమైన పురాతనమైన వృత్తి. భూస్వాములు దగ్గిరా, కౌతుబరి రైతుల దగ్గిరా పేదజనం పాలేరు వృత్తికి కుదురుకుని ఏడాదిపాటు పని చెయ్యడం రివాజు. ఏ యేడాదికి ఆ యేడాదే కొత్తగా కుదుర్చుకోవాలి. దోళపూర్ణిమనించి దోళపూర్ణిమ వరకు కృషి సంవత్సరం. ఏపాలేరు ఏ భూస్వాముదగ్గిర కుదురుకోవాలో ముందుగానే మాటలు జరిగిపోతాయి. దోళపూర్ణిమ నాటిరాత్రి భూస్వాముదగ్గిర ఆ ఏడాది పని చేస్తానని మాటఇచ్చిన పాలేరు దగ్గిరికి పోశంపట్టిన పేలాలు వుండేలూ, కేయించిన చెనగలూ పంపుతాడు అది పుచ్చుకోడమంటే పాలేరుగా కుదుర్కోడమన్నమాట ఇక తిరుగులేదు. పుచ్చుకోకండా తిప్పివేస్తే కుదరడానికి సమ్మతి లేదన్న మాట. భూస్వాముడు పేలాలు వుండేలు పంపకపోతే పాలేరుగా నియమించడం ఇష్టంలేదని అర్థం. ఇది పురాతన కాలం నించీ వస్తున్న ఆచారం. అగ్రిమెంట్లన్నా లేనిశక్తి ఈ పేలాల వుండలలో వుంటుంది ఈ నాటికీకూడా. పుచ్చుకు తరవాత మూడు నాలుగు దినాలు స్వేచ్ఛగా పనిపాట్లు లేకుండా ఆటవిడుపు అనుభవించి పనిలోకి దిగేశాడు పాలేరు. పూజ మెడమీద పడిన బక్కిచెడ్డలాగ అవాళనించీ ఏడాదిపాటు తీరికలేని పనిపాట్లలో మునిగిపోతాడు భూస్వాముడు పంటకోసంచెయ్యటోడుస్తాడు. బంగారంతల్లి పంట పలంతి భూదేవి ఇచ్చిన కిమ్మని పంట భూస్వాముడు కళ్ళంలో పోస్తాడు తాను మాత్రం గంజి అంబలితో పిల్లా జెల్లా పోషిస్తాడు, తన పొట్ట నింపుకుంటాడు. "నా కన్న కొడుకు నా పాలేరు" అని సోకారా అంటాడు భూస్వాముడు. కాని క్రియలో గొడ్డులా పని చేయించుకుంటాడు. జాగాలు తొగగోస్తాడు అన్న గింజలు మాత్రం అవసరాలకూ కొలుస్తాడు. అప్పిస్తే వడ్డీ కొడలడు.

పాలేరు ఏ ఏడాది పాటూ క్రీతదాసుడు. కష్టంలోనే సుఖం కెదుకుతాడతడు. తన కష్టసుఖాలు పాటల్లో పాడుకుంటాడు. దుదువు సంధ్యలుండే కతడికి అయినా పాటలకి లోపముండదు. కిల్లాకపటం లేని పాటలవి. తన పాటలకి తానే కవి. ఏదో వొక పాటలో తప్పకవి పేరు తెలియదు.

ఒడియాలో పాలేర్లని హాలియా అంటారు. హాళ అంటే ఏరు. ఏరు పూసేవాడు హాలియా. అతడు పాడే పాటలు విలక్షణమైనవి. వాటిని హాలియా గీతాలు (పాలేరు పాటలు) అంటారు.

ఒడియా పాలేరు పాటలలో ఏ రామాయణంనంటివో కొన్ని తప్పితే తక్కినవి తరచు ఒక్కపాదమూ, రెండు పాదాలూ, మూడు పాదాలూ, నాలుగు పాదాలూ కలిగివుంటాయి. సాధారణంగా మూడు పాదాలతో వుంటాయి మొదటి రెండు పాదాలలోనూ అక్షరాలు సమానంగా వుంటాయి. చివరిపాదంలో దీర్ఘంగా వుంటాయి. చిట్టచివర హేఏఏ అనో, హోఓఓ అనో వినుపు వుంటుంది.

ఒడియా పాలేరు పాటలు లేలిక గా కూచుని పాడడం వుండదు దుక్కిదున్నుతూనో, దమ్ముపడుతూనో, పడు నూరుస్తూనో, బండి తోలుతూనో పాడతాడు పాలేరు కనుక నే చివర అర్థపు తాలు. తన కష్టసుఖాలు, తన హృదయాలు తనపాటల్లో వ్యక్తపరుస్తాడు పాలేరు. అందుకనే పాటకీ ఒక ప్రత్యేకత.

పాలేరు పట్టిన బాగలి పవిత్రమైంది బంగారం పండిస్తుంది. లోకకల్యాణం కలిగిస్తుందది.

బలరామదేవుడి ఆయుధం నాగలి. జనకమహారాజు నాగలితో నే యజ్ఞభూమి దున్నాడు సీతమ్మతల్లి నాగటి చాలులో పుట్టింది నాగలిపట్టి ఒడియా పాలేరు పదం పాడతాడు:

అనంతి జెలెవెళే హాళజాతికి
క్షణికే నవదీప బలాయి ఆణిలె.
కిల్బటమూళే ఉభాకరాయిలె
దక్కి తో పధానకు హో ఓఓ అనంత
లంగళ సాజో జెలెహో
ధవుళ బవుళ బాచ్చాకు నహీం హాళి
అనంతి ఆజ్ఞ హాయిని పాధిలి జగతకు
హే ఏఏ

(అనంతుడు, బలరాముడు) ఏరు పుట్టించాడు.
క్షణంలో నవదీప పొలా దుట్టి తెచ్చాడు.
కల్బటం మొదట నిలబెట్టాడు
ప్రధానిని (పెనకాపుని) తలిచాడు.
నాగలి సజ్జు యిచ్చాడు.
తెలుపు ఎరుపు ఎడ్లజత, కనక్కి మరి ఏగలేదు.
అనంతుడు ఆజ్ఞ అయింది జగత్తులో పాధిస్తాను)

ఎగలేక లేచి పాలేరు, ఏరుపూస్తాడు ఇల్లికూడు తినడానికి వేళ వుండదు. పొగాకు మసాల నోట వేసుకుని దుక్కి ప్రారంభిస్తాడు. పొద్దు రెండు జాములు పైకెక్కుతుంది ఎండ కరకర మంటుంది. కిడుపులో ఆకలి దహించుకుపోతుంది నడుము కుంగి పోతుంది.

పాడా పెలి పెలి మో జీవాకి జ్ఞాన జహీం లంగుడి కాడిబాకు జీహాకో బలనకీం.

(బక్కిఱ తోకి తోకి జ్ఞానం పోయింది. తోక మెలి పెట్టడానికి జీహాంలో బలం లేదు.)

స్థిర హోయి రహీ ఘ కలు లా
తోళాయి ఖోళ వెలా లా.

(చెల్లీ, కమలా! నువ్వు నిరంగా వున్నావో? నీ అన్న ఆకలితో దగ్గిపోతే!) అని రాగం విసురుతాడు చెల్లెలు దగ్గిరకూడు ఆలస్యంగా తేవడం సయించలేదు. భార్య అయితే ఇక చెప్పనక్కరలేదు.

ఒడియా పాలేరు - దృష్టిలో శివుడూ, రాముడూ అందరూ పాలందున్నే రైతులే, పాలేరే

ఒక పాలేరు పాట: ఎర్రకల కేళనించి ఏనుపూసి పొలందున్నుతూ వుంటాడు శివుడు. కరకర ఎండెక్కుతుంది. కడుపులో ఆకలి కరకర మంటుంది. పొద్దుగ్రిల్లిపాడు పొలానికి తేవడం ఆలస్యం చేస్తుంది. ఇప్పు వాకిలి దక్కబెట్టి, పాచి పనులు పూర్తిచేసి పిల్లాజెల్లా ఆకాటం చూచుకొని, ముస్తాబు చేసుకుని మరీ దగ్గిరూడు పట్టుకు పొలానికివచ్చుదామె తిక్కుతూ తాపతూ శివుడికి అరికాలి మంట నెత్తికెక్కుతుంది. ఛస్తుంటాడు

"కీంపో ఘూంట్టో నా ఉచ్చుకో?"
"జాణ నా? ప్రభూ! పిల్లా లంగ జంజాళో?"

పడకేహేవు అధికాలిగా మహాగోళో
తళ్ళర భయిక పొర్వతింకర బాళో
ఖిడిజిబ బఖెళ్ దవురి దొసారి చిసా
మాళో కే

"ఏమే దల్లి ఆలస్యమైంది?"
"పిల్లల జంజాటం తెలియదా ప్రభూ!"

మాటమీద మాట పెరిగింది. పెద్దలగడ మయింది.

తళ్ళరుడు పొర్వతి జుత్తు పట్టుకున్నాడు.

తెగి పోతుందేమో పొర్వతి జుత్తు సరాం; రెండు పేట బంగారం పూసలు సేం!

తన నిత్యజీవితమే శివపార్వతులలో చిత్రించుకు పాడతాడు పాలేరు.

రాము లక్ష్మణ దోయి గోటిభాయి
రాము ఘండేలంగళ లళన ఘండె మయి
పల్లా పడసిబె లక్ష్మణ సీతయా జిబె
యిబె హో ఓ ఓ.

(రాముడూ లక్ష్మణుడూ ఇద్దరూ అన్నదమ్ములు. రాముడు జాగలిపట్టి దున్నుతాడు. లక్ష్మణుడు కొల్లుతోలుతాడు లక్ష్మణుడు ఆకు (జాకు) అంది న్నాడు నీకు ఊసున్నది) ఎంత ఇక్కని కల్పనపాలేరుది! అందరూ త్యజసాయి దాన్లే ధూళోళం మీద పంట పండించడానికి సాగు తప్ప ఎవరికైనా ఇంకేం పనుంటుంది? ఎంత సరళమైన భావన!

అర్థాళలితో వున్న పాలేరుకి బక్కిచెడ్డు కట్టబెట్టి భూమి సాగు చెయ్యమంటాడు ధనమే ప్రాణమనుకున్న భూస్వాముడు. పాలేరు పాల బక్కిచెడ్డు పరమ కష్టం.

హాడా బళేదకు హాలియా మంగే జాహీం
హాడా పెలిపెలి మాడేహా ప్రాణజాహీం
కీ గీత గాయిబి బుధా బళేదకే ఏ ఏ -

(బక్కిచెడ్డంటే పాలేరు కొలదు.
బక్కిచెడ్డు తోకితోకి జా కొంట్లో
ప్రాణంలేదు

ఏంపాట పాడేది మనిషిలెద్దులాగా!)

మిత్రులు దాసు కుంజవిహారీదాసు అన్నట్లు ఒడియా పాలేరుపాటల్లో అలంకారాలేదు, రసముంది. చాతుర్యంలేదు, మాధుర్యముంది. అన్నవేదు, వ్యంజనముంది. ఒక్కొక్క పదంలో కనబడే జీవచిత్రం ఎందరెందరో గొప్పగొప్ప కవుల్లోకూడా దుర్లభంగా వుంటుంది.

ఒడియా పాలేరు పాటలలో హాలియా రామాయణం (పాలేరు రామాయణమని) వో దక్కని పాటవుంది. సరళమైన భావాలతో ఎంతో ఆకర్షవంతంగా వుంటుంది. ఏ తాపహరణ ఘట్టం చూడండి.

"రాము మో లయిఖణ కాటితో
గలెగార
పత్రకుడియాకు కే డాహియా
ఘేరా ఘుర
పత్రకుడియాకు కే భిక్షా దెబి యాగే
నండారి జోగియా!

నండారి జోగి ఆకు ఘుర బన ఘుర కే భిక్షు తు నెబు అది దండయాత్ర రచా బనకు జాయి ఘంటి దశరథ పుత్ర
బనకు అపేక్షి రోపాయి పంచాడెబె
మత కెవుంచారి బలి పచారిబె."
"భిక్షు నో డెకె కిరంగ థాళ్ర
అగ్ని జేయి పళాయిబి గో
ఏ ఘోర బనర
జెకె జీవజంతు పోడి మరిబె
నే దోష నీతయా కర హో ఓ ఓ."

(సీత: జారామడూ, లక్ష్మణుడు గిరిగీసి వెళ్ళారు.
పర కుటీరం, కమలదడి.
యోగీ! ఈ పత్రాల గుడిసెలో ఏం భిక్ష ఇచ్చేది నీకు?
యోగి! పైగా మా కుటీరం
అడవిలో వుంది.
బిజ్ఞమే కావలిస్తే ఓ ముహూర్త
కాలం ఆగు
దశరథ కుమార్కు అడవికి వెళ్ళారు.
అడవినించి వస్తే నీ వంటకోసం-
బత్తెమిస్తారు.
యే మతంనుంచి వచ్చావని నేనడం
విచారిస్తాను
యతి. శివుడి పళ్లెంలో విద్రుంపెట్టిపోతే
ఈ ఘోరవనంలో అగ్గి ముట్టించేస్తాను.
జీవజంతువులన్నీ కాలి చస్తాయి.
ఆ పాపం నీకా! నిన్ను -
పట్టుకుంటుంది.)

సీతారాములు అడవికి పోతూవుంటే ఆపకలిగిన మంచినుంచి, అయోధ్యలో లేకపోయాడా? అని పాడతాడు పాలేరు.

ఎడెబడ రాజ్యరి బిచేలోళ్ళ జాహీం
రహారాను నజా బనకు నకహిలె కేహీం.

(ఇంత పెద్ద రాజ్యంలో విచేకవంతుడెవడూ లేకపోయాడు, 'రామా, ఆగు, అడివికి వెళ్ళకు' అని అనలేకపోయాడు)

భార్యని రావణాసురుడు ఎత్తుకుపోకుండా జాగ్రత్త చెయ్యలేని రాముణ్ణి నిందిస్తూ పాడతాడు పాలేరు.

రఖిసపాలిలు నిజభారిజా
రావణ నెలాసీతా
రఖిసపాలిలు ఏళోయి ఘూరణ్,
శిలు రాజకుళే కళంక
తోళాను రఘుమణి!

(ఒక్క భార్యని నిలుపుకోలేకపోయావు, రావణుడు ఎత్తుకుపోయాడు సీతని! స్వంత ఇల్లాలిని కాపాడలేకపోయావు రాజకులానికి కళంకం నువ్వు. పైగా నీ పేరు రఘుమణి!)

ఊళ్ళో భాగవత మండిరం లో శ్రీ పరిపండా అప్పలస్వామి పురాణం చెంటాడు ఒడియా పాలేరు ఒడియా పురాణాలకు మరొకడు అర్థం చెప్పనక్కరలేదు. మన తెలుగు పురాణాల్లాగా ఒకరసద్యం ఇదివరే మరొకరు అర్థం చెప్పే చింతతంతు ఎక్కడా లేదు. ఆబాల గోపాలానికి అర్థమవుతాయివి ఊళ్ళో విన్న పురాణమయితే తన పాటల్లో కి మలుచుకుంటాడు ఒడియాపాలేరు. మహా పండితుడు అనుకరించినట్టుంటాయి కొన్ని భగవద్గీతలోని—

క్లైబ్యం మాస్మగమః పార్థ!
నైతత్త్వయ్యుపపద్యతే,
క్షుద్రం హృదయ దౌర్బల్యం
త్యక్త్వోత్తిష్ఠ పరంతప!

అన్నట్లుగా ఒడియాపాలేరుపాటలో,
"బలంతి మాగుణహో పార్థతుహి
ధను ధాడి కిహాం బసిలు స్థిరహోయి!
బసిలాలేళ ఎహాసుహోయి బీర!
జేగేజేగి ధనుధర పార్థదర.
(శ్రీకృష్ణుడంటున్నాడు:
'ఓఅర్జునా! నువ్వు వినుమ.
బిల్లుపట్టేసి ఎంతసేపు దడికిలబడ్డావు?
కదుడా! కూచుండికి ఇది వేళకాదు.
వేగం వేగం ధనుస్సు పట్టుకో, పార్థా
పట్టుకో) అని వినిపిస్తుంది.

కృషికుల కృషి జీవనం ఈ పాలేరు పాటల్లో విస్పష్టంగా ప్రతిధ్వనిస్తుంది అందుకనే ఒడియా లోకసాహిత్యంలో వీటికి వొక ప్రత్యేక స్థానముంది

సాసాసాథిలు దామురి దరావు
బడ బడ హేలె బాళధరి జావు.

(చిన్ని చిన్ని వాళ్ళమై వున్నప్పుడు దూడలు మేపుతాం.
పెద్ద పెద్ద వాళ్ళమయ్యాక ఏరు పూసుకు వెళతాం)

ఇదే పాలేరు జీవనం.

[ఈ రచనకి ఆధారం విశ్వభారతి కాంతిని కేతనం వారి ఒడియాలోకి గీత పి శాహాణీ]



పంటభూములకు పుష్కలంగా ఏరందించే కృష్ణానదిపై బ్యారేజి దృశ్యం.

సుమనస్సూక్తం

కౌముది

తన 'ముదం' దీపాన్ని ఇతరుల
అముదంతో వెలిగించుకోవడం తప్పు
ఇతరుల కోసం తను దీపంవలె
కాలుతూ వెలగటం ఒప్పు

మనసూ, మనసూ, కలసిన చోట
మానవత్వం వికసిస్తుంది
మాటా మాటా ఢీకొంటే
దానవత్వం విజృంభిస్తుంది!

ఉపన్యాసాల సైనిక విన్యాసాలకు బెదిరి
దారిద్ర్యం, తన దురాక్రమణలు విడిచిపోదు
కవిత్వంలో లాగే నిత్య జీవితంలో కూడా
వ్యర్థవాగ్నిచయం కూడదు!

కత్తి మొనపై నిలచి నెత్తుటజడిలో తడిస్తేనేకాని
కమ్యూనిజం మొలకెత్తదనడం
పిడుగుకూడా బియ్యానికి ఒకటే మంత్ర మనే
పిడివాద లక్షణం

సౌమ్య దృష్టితో విషముష్టిలో
తియ్యని సృష్టికి అవకాశాలను ఆవిష్కరించడం
నేటి మానవుడు నేర్చుతున్న
సౌహృద్య ప్రయోగం
స్వయం జ్యోతి తటస్థ నీతి
అది, చెండాడుతుంది అరులను ఇరులను
మనకాళ్ళను మనం అనుమానించి
పరాయి, పాదాలను, ఆహ్వానించడం
ఒక విధమైన మనోజాడ్యం
అది, తెరుస్తుంది జన్మజన్మాల
దాస్యానికి తిరుగులేని
రహదారులను!

"బాపు" చిత్రకళ

ప్రపంచంలో ప్రతి ఒక్కడికీ పని చేసుకునే హక్కు, తిండి తిని హక్కు, తనను పరిపాలించేవాడికి వోటు వేసే హక్కూ వగైరా వుండటం ఎంత అవసరమో, తమ కానందం చేకూర్చే సాహిత్యాన్ని, సంగీతాన్ని, చిత్రలేఖనాన్ని, నాట్యకళనూ అనుభవించేహక్కు కూడా అవసరమే. అయితే చాలా కాలం పాటు అనేక కళలవాళ్ళు కొమ్మెక్కి కూచుని జనసామాన్యంపట్ల లక్ష్యం ఉంచాయి కాదు. వాకు బుద్ధి తెలిసినాక కూడా కళలు కొద్ది డజన్లమంది కాణాచిగా ఉంటూ వచ్చాయి

ఈపరిస్థితినుంచి పురోగమనంసాధ్యం కావడానికి రెండే మార్గాలు. కళలు ప్రభుత్వపరం కావటమో, వ్యాపారధర్మాన్ని అవలంబించటమో. మొదటిదానికి అవకాశంలేదు గనక రెండోది అమలుకి వచ్చింది కళా వ్యాపారం చీట్లపేక మాజిక్ లాటిది. ఇందులో "ఫోర్సింగ్ డిక్లర్" ట్రిక్కులాంటివి ఉంటుంది. పాదాసరుక్కు గిట్టుబాటు మేలుజాతి పదుకుకింద ప్రచారపు ఒత్తిడితో విక్రయించడం అయినా అయిన మన వ్యాపారస్తులకి హస్తలాఘవం అంతిగాలేని కారణంచేత కొందరు "కెమ్స్" లాటివాళ్ళు ముందు కొచ్చి ప్రజాభిమానాన్ని చూరగొన్నారు. చిత్రకళా రంగంలో బాపుస్వయంప్రకాశంతో ముందు కొచ్చిన "వజ్రపుకుడు."

బాపు బొమ్మలతో ప్రతిభా చిత్రలేఖనంలో ఒక కొత్తయుగం ఆరంభమయింది. అతనిది స్వతంత్ర బాణీ అనేకమంది పాశ్చాత్య చిత్రకారులనుంచి అతను "గీత"ల్లో ఉండే మహిమ గ్రహించాడు. అందుచేతనే బాపు బొమ్మల్లో నిర్జీవమైన గీత అంటూ ఉండదు. కాని అతని బొమ్మల్లో "మనిషి" గీతలుంటాయి.

బాపు అందమైన మనుషులనే — ముఖ్యంగా స్త్రీలను — వేస్తాడేమో అనుకొని కొన్నాళ్ళు నేను కూడా అపోహపడ్డాను. కాని బాపు సృష్టించే అందం అతని బొమ్మల్లో ఉంది — మనుషులలో కాదు ఇంకొక విశేషమేమంటే బాపు బొమ్మలు కథకుడు చెప్పని ఎన్నో విషయాలను చెబుతాయి. అది సృజనాత్మకమైన కళ.

బాపువేసే బొమ్మల్లోని మనుషులు వాస్తవ వ్యక్తులే అయి ఉంటే వాకు అసహజమైన నటులుకారేలినింది. ఆయా పాత్రల మనస్థితి, స్వభావమూ బొమ్మలో రూపుకట్టినట్టు కనిపిస్తుంది. ఈ శక్తిని ఏ ఇతర తెలుగు కళాకారుడి లోనూ చూడలేదు.

బాపు ప్రతిభ పర్వతో ముఖ్యమైనదని వేరే చెప్పనవసరం లేదు. పురాణ కథలకూ, చారిత్రక కథలకూ, ఆధునిక సాంఘిక కథలకూ కూడా అతను చిత్రాలు చిత్రించాడు. ఏరకం చిత్రరచనలోనూ అతన్ని అందుకోగల వాణ్ణి చూసినట్టు వాకు జ్ఞాపకం లేదు. బాపు చిత్రకళా ప్రదర్శనం చూసిన వారందరు నాతో ఏకీభవిస్తారనుకుంటాను.

[విజయవాడ - గాంధీనగరంలోని ఆంధ్రా ఫిలిం ఛేంబరు హాలులో జనవరి 26-27 తేదీలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 8 గంటలవరకు, మిగతారోజుల్లో సాయంత్రం 6 గం. నుండి 8 గం. వరకు బాపు చిత్రకళా ప్రదర్శనం ఏర్పాటు చేయబడింది.]

"శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

వయం అయినా మన వ్యాపారస్తులకి హస్తలాఘవం అంతిగాలేని కారణంచేత కొందరు "కెమ్స్" లాటివాళ్ళు ముందు కొచ్చి ప్రజాభిమానాన్ని చూరగొన్నారు. చిత్రకళా రంగంలో బాపుస్వయంప్రకాశంతో ముందు కొచ్చిన "వజ్రపుకుడు."

బాపు బొమ్మలతో ప్రతిభా చిత్రలేఖనంలో ఒక కొత్తయుగం ఆరంభమయింది. అతనిది స్వతంత్ర బాణీ అనేకమంది పాశ్చాత్య చిత్రకారులనుంచి అతను "గీత"ల్లో ఉండే మహిమ గ్రహించాడు. అందుచేతనే బాపు బొమ్మల్లో నిర్జీవమైన గీత అంటూ ఉండదు. కాని అతని బొమ్మల్లో "మనిషి" గీతలుంటాయి.

బాపు అందమైన మనుషులనే — ముఖ్యంగా స్త్రీలను — వేస్తాడేమో అనుకొని కొన్నాళ్ళు నేను కూడా అపోహపడ్డాను. కాని బాపు సృష్టించే అందం అతని బొమ్మల్లో ఉంది — మనుషులలో కాదు ఇంకొక విశేషమేమంటే బాపు బొమ్మలు కథకుడు చెప్పని ఎన్నో విషయాలను చెబుతాయి. అది సృజనాత్మకమైన కళ.

బాపువేసే బొమ్మల్లోని మనుషులు

చెముడు - నాగరికత ఫలితమా?

ఆధునిక నాగరికత ఫలితంగా మానవజాతికి లాభాలతోపాటు అనేక అరిష్టాలు కూడా కిట్టుతున్నాయి. ఈ అరిష్టాలలో గుండెదడ, రక్తపుపుడుకు మొదలయిన వ్యాధులు శీఘ్రగతిగినవి నగరాలలోని ఉద్రిక్త జీవితఫలితంగానూ, కొద్ద, గోల, గొడవ మూలంగానూ, చాలా మందికి మధ్యవయస్సులోనే చెముడు కస్తోందని యిప్పుడు కనిపెట్టారు.

శబ్దాధ్యాయంలో చెముడు, నడివయస్సు నుంచీ బాగా వినిపించకపోవడం ప్రకృతి సిద్ధమయినవి కావనీ, నాగరిక ఫలితంగా కట్టుతున్న వ్యాధులని తేలు స్తోంది. ఆరోగ్యకరమైన, ప్రకృతి సహజమైన పరిస్థితులలో జీవించే పాత కాలపు ప్రజలెవరికీ, చెముడు యిప్పుడున్నంతగా వుండేదికాదు వాయిచివరంటా చెముడు, గుడ్డి లేకుండా ఆరోగ్యంగా వుండే వారు శ్రవణశక్తి నాగరిక జాతులలో తగ్గడానికి కలకారణాలగురించిపాశ్చాత్యదేశాలలో జరిపిన పరిశోధనల ఫలితంగా, శ్రవణశక్తి, ప్రజలు జీవించే పద్ధతులమీద పరిసరవాతావరణంమీద, ముఖ్యంగా ఆధునిక నాగరిక ఫలితంగా ఉత్పన్నమయేకొద్ద, గోల, గొడవకి కారకంతగురి అవుతున్నారన్న విషయంమీద ఆధారపడి వుంటుందని శాస్త్రజ్ఞులు నిరూపించారు.

పూర్వకాలంలో కూడా పారిశ్రామిక ప్రాంతాలలో నివసించే వారికి, ధ్వని తక్కువగా వుండే ప్రాంతాలలో నివసించే వారికన్నా శ్రవణశక్తి తక్కువగా ఉండేదని కూడా శాస్త్రజ్ఞులు నిరూపించారు. అత్యధిక ధ్వని పూరితమైన ప్రాంతాలలో చాలా కాలం జీవించినట్లయితే, అట్టివారు చివరిరోజులలో ప్రశాంతమైన ప్రాంతాలలో జీవించినా కూడా వారికి శ్రవణశక్తి తగ్గడం తప్పదని వారి అభిప్రాయం. (గ్లోబల్)

పరీక్షలకు నిలిచిన కృత్రిమ మూత్రపిండం

లండన్ పెయింట్ థామస్ హాస్పిటల్‌లోని హృదయకోశ శస్త్రచికిత్సా నిపుణుడు శ్రీ డొనాల్డ్ లాంగ్ హెర్ రూపొందించిన కృత్రిమ మూత్రపిండం ఒకరోగి మూత్రపిండములకు బదులుగా దక్కగా ఆరుజాతాలు పనిచేసింది.

ఈ యంత్రం వివరాలు బ్రిటిష్ వైద్య పత్రిక 'లాన్సెట్'లో తెలుపబడినవి. చాలా ప్రయోజనకరమైన యంత్రమని బ్రిటిష్ వైద్యులు ప్రశంసించారు. ఎత్తు 20 అంగుళాలుంటుంది. ఇద్దరు మనుషులు సులభంగా కదిలించవచ్చు. ఇటి శస్త్ర చికిత్సలలో ఇంత వరకూ వైద్యులు వాడుతున్న యంత్రాలు పెద్దవి. ఇది చాలా చిన్నది. సులభంగా పనిచేయించవచ్చు. అవసరమైతే రోగి వాడిని ఉపయోగించి రక్తంకూడా ఇంగులోకి పంపించవచ్చు అంటే పునరుపయోగించేయుండు యంత్రమున రక్తంతో నింపవలసిన అవసరం ఉండదు.

అవసరమైతే సహజమైన మూత్రపిండములకు బదులు కొన్ని నెలలు ఈ యంత్రాన్ని ఉపయోగించవచ్చునుకుంటున్నానన్నారు శ్రీ లాంగ్ హెర్ అట్లా వుపయోగించినా రోగికి కష్టంగా ఉండదు. రోగి మూత్రపిండము త్వరగా బాగుపడే అవకాశం ఉంటుంది అని చెప్పారు.

2,400 సంవత్సరాలనాటి కొయ్య గుడిసె

దక్షిణ సైబీరియాలోని తువా స్వపరిపాలన మండలం సాగ్లీ పర్వత లోయలో నుండుకింద 2,400 సంవత్సరాలనాటి కొయ్యదుంగల గుడిసెలు కనుగొనబడ్డాయి. అవి బహుశా పశుపాలకులు ఉపయోగింపబడి ఉంటాయి. ఎండుకర్రలు, బంగారు, కంచు అభరణాలు, కొయ్యతో చేయబడిన వస్తువులు ఆ గుడిసెల్లో వున్నాయి.

పుస్తక పరిచయం:

కృత్రిమ భేదాలనధిగమించే మానవత 'రాగ రేఖలు'

కులభేదం, మతభేదం, జాతిభేదం మానవుడు పెట్టుకొన్న గోడలు, సృష్టించుకొన్న అభ్యంతరాలూ నూ. స్థూలంగా చూచినా, సూక్ష్మంగా పరిశీలించినా కులు, మత, జాతిభేదాలను పట్టి మానవులను వేరు చేయలేము అవి కృత్రిమం. అవి అంతరాల్నీ, అంతరువుల్నీ సృష్టించలేవు. కాని మానవుడు వీటిని చాలపట్టుదలగా పాటిస్తున్నాడు. జీవజాలంలో మంచి చూపు, వివేచనా శక్తి, బుద్ధిని కిత్యమూగలది మానవుని కే. అదే ప్రకృతిమీద ఆధిపత్యాన్ని ఇచ్చింది. కాని, అతనిలో పెద్దరికానికి మూలం అయి బుద్ధినైపుణ్యాన్నీ, వివేచనా శక్తినీ సందేహాస్పదంచేసే ఈ భేద పరిగణన ఒక్క మానవునిలోనే కనిపిస్తుంది అతడే దానిని చాలా పట్టుదలగా పాటిస్తున్నాడు.

ఆ భేదపరిగణన ఎప్పుడొచ్చినా, ఎప్పటి నుంచి వచ్చినా అది పట్టి వివేచనాశక్తి కూన్యతనే కనబరుస్తుంది. ఆ అభిమాన దురభిమానాలకి మూలంలేదు అని వ్యక్తుల లోని మంచిని, పవిత్రదనమునూ, మంచి లక్షణాల్నీ అణచివేస్తున్నాయి.

శ్రీ జి. వి. కృష్ణారావుగారు వ్రాసిన "రాగ రేఖలు" ఈ జీవిత సత్యానికి సాహిత్య కల్పన.

ఈ నవలలోని పాత్రలు శాంతమ్మ, ధర్మకీర్తి, చిత్ర, గుణవర్ధన, మొదలయిన వాళ్లు అందరూ కొయ్యలు. ఆలోచనా పరులు, మత రీత్యా ఒకే ఆలోచనా ధోరణికి చెందినవారూకూడా.

వారిమధ్యనున్న అంతరం కయస్సుకి సంబంధించినది. అంతరువు ఆస్థానికి సంబంధించినది తప్ప కేవలం కులు శాంతమ్మ అనే కొడుకు మంచి పంట భూమిగలవాళ్ళు. గుణవర్ధనుడికి భూమి వున్నా అది సారవంతం కాకపోవడం చేత కూలి చేసుకు బ్రతుకుతున్నాడు చిత్ర అనాథగా శాంతమ్మ పోషణలో పెరిగింది. పెరిగిన పరిస్థితులపట్టి ఇరువు సంస్కారంలో కనబడిన అతి స్వల్పమైన తేడా తప్ప వారిని వేరుగా కనబరిచే ఆధారాలేవి లేవు.

కాని, వారిమధ్యనున్న సంబంధాలలో కృత్రిమమైన అంతరాలు కల్లోలం తెచ్చిపెట్టేయి శాంతమ్మ కొడుకు ఆంధ్ర జాతికి చెందినవారూ,

(మిగతా 6వ పేజీలో)

జండూవారి 4 ఇంటిల్లపాదీ కోరుకొనే ఉత్పత్తులు

ద్రాక్ష-ఆసవ
కేంఫో-కోడి-వసాకా
దగ్గు, కాంపము తక్కువగా నివారిస్తుంది
కేసరి జీవన్
బాలశూలార్క్ జండూ తయారుచేసిన
స్వర్ణోత్పత్తం అయినప్పుడు గైడ్ మిక్సర్
జండూ ఫార్మాస్యూటికల్స్ ప్రై. లి.,
బొంబాయి-28.

JEYRAD RADIO
జైరాడ్ కొత్తగా మీకు నేనే 4 ప్రియమైన రేడియోలు
దేనికదే శ్రేష్ఠమైనవి అందిస్తాయి:
U 125 5 V 3 వాల్వ్స్ ఎసి/డిసి రూ. 125/-
U 147 5 V 3 - 5 వాల్వ్స్ ఎసి/డిసి 185/-
A 222 5 V 3 వాల్వ్స్ ఎసి రూ. 225/
A 152 6 V 3 వాల్వ్స్ ఎసి రూ. 285/-
● ప్రతి రేడియో అమర్చిన ఎంటెనా కూడా ● ఎంటెనా కూడా ఉచితం అవసరం
జైరాడ్ ఎలెక్ట్రానిక్ ఇండస్ట్రీస్
38, మెడోస్ స్ట్రీట్, మద్రాసు-3

రకములో నిశ్చయమైనది...
ఖర్చు తక్కువతో తిరిగేది...
డిజైనులో అందమైన, నిశ్శబ్దంగా తిరుగుతూ గణేష్ డిలైట్ ఫాన్సులు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఒరుదుడుకులు లేకుండా ఏళ్ళు తరబడి బాగా తిరుగుతాయి గణేష్ ఫాన్ బ్లేడ్ పరిధి కూడా అత్యధికంగా గాలి కలిగించడానికి కాన్ఫ్ నమూనా కోణంలో తగిలించబడినది
గణేష్
డిలైట్ ఫాన్స్
గణేష్ ఫ్లోర్‌మిల్స్ కంపెనీ లిమిటెడ్
81 65 నవాబ్‌నగర్ రోడ్ న్యూఢిల్లీ 15
మద్రాస్ డిపో: నం. 2, తంబుచెట్టివీధి (ఫోన్ 21880)
విజయవాడ డిపో. సామరంగంచాళ్
ఆంధ్రప్రదేశ్‌కు సోల్ ఏజెంట్లు:
మదురా కోట్ ఇండియా కార్పొరేషన్ (వ. లి) విజయవాడ - సికింద్రాబాద్

ఫోను నెం 37 & 182 గ్రామ్: TWINKLE
శ్రీ కృష్ణా
జూట్ మిల్స్ లిమిటెడ్.,
ఏలూరు
(లైసెన్సు: ఈస్టిండియా కమర్షియల్ కంపెనీ (ప్రైవేట్) లిమిటెడ్
* నాణ్యమైన పురికొస, బియ్యం సంచులు, ధాన్యపు సంచులు, అన్ని ఇతర రకముల గోనె సంచులు తయారు జేయుచున్నారు.
* ప్రశస్తమైన 'ఏలూరు' పురికొస అన్ని పోగులలోను, కండెలుగాను, దిమ్మలుగాను కూడా లభ్యమగుచున్నది.
* ఆంధ్రప్రదేశ్‌లో అన్ని పట్టణములలోను, మద్రాసు లోనూ ముఖ్యమైన గోనెసంచుల విక్రేత లందరివద్ద లభ్యమగుచున్నవి.
KRK